www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | శనివారం | 23 నవంబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :04 వేల : 5.00

మెతుకు సీమ
నిత్యం - ప్రజల పక్షం తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలనా కథనాలకు కేరాఫ్ గా నిలిచిన ' మెతుకు సీమ '
విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలంగా దూసుకెళ్తున్న ' మెతుకు సీమ '
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా,
నియోజకవర్గం జిల్లాల వారీగా విలేకరులు కావలెను.
9032793832 , 8848667610

ఆ పదిమందికి ఊరట..

## ఫిరాయింపులపై స్పీకర్ నిర్ణయమే ఫైనల్

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై హైకోర్టు ధర్మాసనం సంచలన తీర్పు



- తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం - ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన - నాలుగు వారాల గడువు పెడుతూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పు కొట్టివేత

హైదరాబాద్,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్పై తెలంగాణ హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కు సూచించింది. నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్దేనని కూడా స్పష్టం చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలం ది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. భారాస తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ భారాస ఎమ్మెల్యే లు పాడి కౌశిక్ రెడ్డి, కె.పి. వివేకానంద్ లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితో పాటు దానం నాగేందర్పై అనర్హత వేటు వేయాలంటూ మిగతా 2 లో..




ఫిరాయింపులపై స్పీకర్ చర్య తీసుకోవాలి - లేదంటే సుప్రీంను ఆశ్రయిస్తాం: కేటీఆర్

## రాష్ట్రానికి ఫార్మా పెట్టుబడులు

తెలంగాణలో కార్యకలాపాల విస్తరణకు ఆరు కంపెనీల ఆసక్తి

మొత్తం రూ.5260 కోట్లు పెట్టుబడులు.. 12490 మందికి ఉద్యోగాల కల్పన

కాలుష్య రహిత గ్రీన్ ఫార్మా కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు



హైదరాబాద్,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : దేశంలో పేరొందిన ఫార్మా కంపెనీలు హైదరాబాద్ లో భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. తమ కంపెనీల కార్యకలాపాల విస్తరణతో పాటు కాలుష్య రహితంగా ఏర్పాటు చేసే గ్రీన్ ఫార్మా కంపెనీలను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులు శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో సంప్రదింపులు జరిపారు. ఎంఎస్ఎన్ గ్రూప్, లారస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్, అరబిందో ఫార్మా, హెటిరో ల్యాబ్స్ కంపెనీల ప్రతినిధులు, టీఎస్ఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫార్మా కంపెనీల ప్రతినిధులు తమ పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన ఎంవోయూలపై సంతకాలు చేశారు. ఈ ఆరు కంపెనీలు కలిసి దాదాపు రూ.5260 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటి ద్వారా ఫార్మా రంగంలో 140 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన ఫార్మా సిటీలో వీటికి అవసరమైన యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించనుంది. ఎంవోయూల ఒప్పందాల ప్రకారం ఎంఎస్ఎన్ లాబోరేటరీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ తో పాటు ఆర్ అండ్ డీ సెంటర్ నెలకొల్పనుంది. లారస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా ఫార్ములేషన్ యూనిట్లు నెలకొల్పుతాయి. గ్లాండ్ పార్మా ఆర్ అండ్ డీ సెంటర్, ఇంజెక్టబుల్స్, డ్రగ్ సబ్బన్స్ మాన్యుఫాక్చర్ యూనిట్లను స్థాపించనుంది. డాక్టర్ రెడ్డీస్ లాబ్స్ ఇంజెక్టబుల్, బయో సిమిలర్ల యూనిట్ ఏర్పాటు చేస్తుంది. హెటిరో ల్యాబ్స్ ఫినిషిడ్ డోస్, ఇంజక్టబుల్ తయారీ పరిశ్రమ నెలకొల్పనుంది. మరో నాలుగు నెలల్లో ఫార్మా కంపెనీలు తమ నిర్మాణ పనులు చేపట్టేందుకు వీలుగా స్థలాలను కేటాయించటంతో పాటు, ఫార్మా సిటీలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్ డైరెక్టర్ సతీష్ రెడ్డి, లారస్ ల్యాబ్స్ ఈడీ వివి రవికుమార్, గ్లాండ్ ఫార్మా సీఈవో శ్రీనివాస్, ఎంఎస్ ల్యాబ్స్ సీఎండీ ఎంఎస్ఎన్ రెడ్డి, అరబిందో డైరెక్టర్ మదన్మోహన్ రెడ్డి, హె టిరో గ్రూప్ ఎండీ బి. వంశీకృష్ణ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## గడపగడపకూ ప్రభుత్వ కార్యక్రమాలు

ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి 7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాల్లో కార్నివాల్ అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క




హైదరాబాద్,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని సూచించింది. అన్ని శాఖల అధికారులు ప్రజాపాలన విజయోత్స వాల సంబరాలు జరపాలని నిర్ణయించింది. ఇం దులో భాగంగా నెల 30న మహబూబ్ నగర్ రైతు దినోత్సవం సభ డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో కన్నుల పండగ కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంకల్పిం చారు. పండుగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించనున్నారు. రాష్ట్రస్థా యి అధికారుల సమీక్ష సమావేశంలో ఉపము ఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పలు సూచనలు చేశారు. మావేశానికి మంత్రులు ఉత్త మ్, పొంగులేటి, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా, ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విప్లవాత్మక పథకాల అమలు, కార్యక్రమాలను రాష్ట్రంలోని ప్రతి గడప గడపకు చెర వేసేలా విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం నేడు. సాయంత్రం సచివాలయంలో సమావేశమైంది. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి మిగతా 2 లో..

## అదానీతో ఒప్పందాలు రద్దు చేసుకోవాలి


ఈ దిశగా రాహుల్ చర్య తీసుకోవాలి - కాంగ్రెస్ వి డబుల్ స్టాండర్డ్ విధానాలు

రూ.100 కోట్లు అదానీ నుంచి విరాళం తీసుకుంది - మీడియా సమావేశంలో కేటీఆర్



హైదరాబాద్,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా? అని బీఆం ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ప్రతి రోజు అదానీని విమర్శించే రాహుల్ గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభు త్వంతో చేసుకున్న ఒప్పందాలకు మద్దతి స్తు న్నారా? చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంపై కేటీఆర్ తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడారు. పారిశ్రా మికవేత్తలు ఎవరూ ఊరికే విరాళాలు ఇవ్వరని మహారాష్ట్ర ఎన్నికల సభల్లో రాహుల్ గాంధీ చెప్పారు. "నీకిది, నాకది" అని ఏదో పెద్దదే ఆ శించి ఇస్తారని అన్నారు. మరీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 100 కోట్లు అదానీ నుంచి విరాళం తీసుకుంది. రాహుల్ గాంధీకి తెలిసి తీసుకునారా? లేక తెలియకుండా తీసుకున్నారా? కాంగ్రెస్ జాతీయపార్టీ. దానికి దేశవ్యాప్తంగా ఒక్కటే విధానం ఉండాలి కదా? కానీ ఢిల్లీలో అదానీ మంచివాడు కాదు 7% గల్లీలో మాత్రం అదానీ మంచోడు. కాంగ్రెస్ పార్టీది గల్లీలో ఒక నీతిఢిల్లీలో మరో నీతి? బీజేపీ ది డబుల్ ఇంజిన్ అంటున్నారు. మరి కాంగ్రెస్ డబుల్ స్టాండర్డ్స్? కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. అదానీ వ్యవహారంలో కాంగ్రెస్ వాళ్లు గుడ్ అదానీ, బ్యాడ్ అదానీ అనే విధానం పాటిస్తున్నారు. వాళ్ల పార్టీకి చందాలు ఇచ్చి ఆర్థికంగా సాయం చేస్తే గుడ్ అదానీ అంటారు. అది వేరే పార్టీలతో కలిసి వ్యాపారాలు చేస్తే బ్యాడ్ అదానీ అంటారు. తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి మిగతా 2 లో..

## భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలి



- వాటిని మరింతగా పటిష్టం చేసుకోవాలి

- లోక మంథన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పిలుపు

హైదరాబాద్,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : భారతీయ సంస్కృతి, ఆచారాలను నిరంతరం పటిష్ఠం చే యాల్సి ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్లోని శిల్పారామంలో లోకమంథన్ ప్రధాన కార్యక్రమాన్ని ప్రారం భించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెల కొల్పాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్ మంథన్ కార్య క్రమాలు చేపట్టినట్లు చెప్పారు. '2018లో రాంచీలో లోక మంథన్ కార్యక్రమం లో పాల్గొన్నా. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పటిష్ఠానికి ఈ ప్రయత్నం గొప్పది. పాల్గొంటున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నా. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ భారతీయ సంస్కృతిలో భాగం. ఇంద్రధనస్సులోని సౌందర్యాన్ని సూచిస్తుంది' అని ద్రౌపదీ ముర్ము అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం మిగతా 2 లో..

# ఆ పదిమందికి ఊరట..ఫిరాయింపులపై స్పీకర్ నిర్ణయమే ఫైనల్

మొదటిపేజీ తరువాయి పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబరు 9న దీన్ని విచారించిన సింగిల్ జడ్జి అనర్హత పిటిషన్లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి వి. నరసింహాచార్యులు దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది. దీంతో జంపింగ్ జంపాగ్లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పారటీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకునేలా అదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం వినోద్ కుమార్ కు సింగిల్ బెంచ్ ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఆదేశాలను సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్లో అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ చేశారు. అసెంబ్లీ కార్యదర్శి రిట్ అప్పీల్పై హైకోర్టు తీర్పు ప్రకటించింది. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు డివిజన్ బెంజ్ స్పష్టం చేసింది. స్పీకర్కు ఏలాంటి నిర్దుష్ట సమయం అంటూ లేదని హైకోర్టు తేల్చిచెప్పింది. తగిన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు కొట్టేవేసింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై 10వ షెడ్యూల్ ప్రకారం నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్కు సీజే ధర్మాసనం సూచించింది.

---

# ఫిరాయింపులపై స్పీకర్ చర్య తీసుకోవాలి

హైదరాబాద్,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై శాసనసభాపతి నిర్ణయం తీసుకోకపోతే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. అనర్హత పిటిషన్ల విషయమై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని బెంచ్ తీర్పుపై ఆయన స్పందించారు. మొన్నటి వరకు సభాపతిని ఆదేశించే అధికారం కోర్టుకు లేదని వాదించారని కేటీఆర్ గుర్తు చేశారు. రీజనబుల్ పీరియడ్లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు సీజే స్పష్టం చేశారని, రీజనబుల్ పీరియడ్ అంటే మూడు నెలలు అని మణిపుర్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో స్పష్టంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

---

# అదానీతో ఒప్పందాలు రద్దు చేసుకోవాలి

మొదటిపేజీ తరువాయి సమర్థిస్తున్నారా? తెలంగాణ కన్నా తక్కువ తలసరి ఆదాయం ఉన్న కెన్యా ప్రభుత్వం ఆత్మగౌరవంతో వ్యవహరించింది. అదానీ మీద అమెరికాలో కోర్టు తీర్పు ఇవ్వగానే, అదానీతో వ్యాపార సంబంధాలను రద్దు చేస్తామని కెన్యా అధ్యక్షుడు ప్రకటించారు. రాహుల్ గాంధీ మాత్రం అదానీ దుర్మార్గుడు అంటారు. మరి కెన్యా ఒప్పందాలు రద్దు చేసుకుంటే మీరు ఎందుకు రద్దు చేయటం లేదు? అదానీ నుంచి రూ.12,400 కోట్ల వ్యాపార ఒప్పం దాలు చేసుకున్నారని కేటీఆర్ గుర్తు చేశారు. రాహుల్ గాంధీ వెంటనే మీ ముఖ్యమంత్రికి ఫోన్ చేసి అదానీతో ఒప్పందాలు రద్దు చేయమని ఆదేశించాలి. ప్రధానితో అదానీ దోస్తీని విమర్శించే రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి అదానీతో దోస్తీ చేస్తే ఎందుకు ఊరుకుంటున్నారు? అదానీతో వ్యాపారం దేశానికి నష్టమని రాహుల్ గాంధీ అంటారు. మరి తెలంగాణకు ఏ విధంగా మేలు జరిగిందో చెప్పాలి. కాంగ్రెస్ హైకమాండ్కు కాదని తెలంగాణలో అదానీకి రెడ్ కార్పెట్ వేశారా? అలాగైతే కాంగ్రెస్ పరంగా అది చాలా నష్టం చేసే పని. వెంటనే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల కూడా అదానీతో ఒప్పందాలను పునఃసమీక్షించాలని కోరారని కేటీఆర్ గుర్తు చేశారు. స్కిల్ యూనివర్సిటీకి విరాళం సరియైనదేనని రాహుల్ గాంధీ భావిస్తున్నారా? అదానీ అవినీతి పరుడని రాహుల్ గాంధీ అంటుంటారు. అలాంటి వ్యక్తితో వ్యా పారం ఎందుకు చేస్తున్నారు? ఇదంతా రాహుల్ గాంధీకి తెలిసే జరుగుతుందని భావిస్తున్నాం. రేవంత్ రెడ్డి గారిపై వెంటనే చర్యలు తీసుకోండి. స్కిల్ యూ నివర్సిటీకి ఇచ్చిన వంద కోట్లు వెనక్కి ఇవ్వండి. రామన్నపేటలో అదానీ సిమెంట్ ఫ్యాక్టరీకి ప్రజాభిప్రా య సేకరణకు ప్రజలు వ్యతిరే కిస్తుంటే కాంగ్రెస్, బీజేపీ ఎందుకు నోరు విప్పడం లేదు? దేశం ప్రతిష్ట మంటగలిసిపోతే బీజేపీ ఎందుకు స్పందించటం లేదు? బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ ప్రయోజనాల కోసం నిజమైన పోరాటం చేస్తోంది. అదానీ వ్యవహారంపై ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ వెంటనే స్పందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అదానీ బండారం మళ్లీ అంతర్జాతీయంగా బయటప డింది. అమెరికా నుంచి ఆఫ్రికా సహా దేశంలో ఆయన వ్యవహారంపై ప్రకంపన లు మొదలయ్యాయి. అదానీపై కేసు పెట్టాలని, జేపీసీ వేయాలని ఎన్నిసార్లు కోరినప్ప టికీ ప్రధాని మోడీ పట్టించుకోలేదు. అదానీ కంపెనీల కు సంబంధించి అవకతవకలు జరిగినట్లు రెండుసార్లు బయటపడింది. అమెరికాలో ఓ కోర్టు అదానీ సంస్థ లంచాలు ఇచ్చినట్లు తీర్పు చెప్పింది. గతంలో హిండెన్ బర్గ్ అనే సంస్థ కూడా అవకతవకలు జరిగినట్లు చెప్పింది. అదానీ అంశం కారణంగా భారతదేశ ప్రతిష్ట అంతర్జాతీయంగా మసకబారింది. అదానీ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టి చాలా మంది మదుపర్లు నష్టపోయారని తెలిపారు.

---

# గడపగడపకూ ప్రభుత్వ కార్యక్రమాలు

మొదటిపేజీ తరువాయి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ శాఖల కార్యదర్శులు, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం సందర్భంగా ప్రజా విజయోత్సవాలు ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. హైదరాబాద్ లోని ఎల్.బీ స్టేడియంలో పాఠశాల విద్యార్థుల దినోత్సవం, వరంగల్ లో మహిళా దినోత్సవం కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, అదేవిధంగా ఈనెల 30 వ తేదీన మహబూబ్ నగర్ లో రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్టు వివరించారు. అదేవిధంగా డిసెంబర్ 7, 8, 9 తేదీలలో హైదరాబాద్ ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ మూడు రోజుల ఉత్సవాలలో మహిళలు, పిల్లలు, పౌరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే, ప్రతీ జిల్లాలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా జరుగుతున్నాయని, అదేవిధంగా ప్రతీ గ్రామ స్థాయి నుండి, మండలాలు, జిల్లా స్థాయి వరకు ఈ ప్రజా విజయోత్సవాలు పండగ వాతావరణంలో నిర్వహిం చాలని తెలియచేసారు. ప్రతీ శాఖలో ఈ సంవత్సర కాలంలో అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలపై అంతర్గతంగా వేడుకలు నిర్వహించుకోవాలని డిప్యూటీ సి.ఎం ఆదేశించారు. ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విజయాలను ప్రతీ వ్యక్తికీ చేరవేసేలా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను విస్తృత స్థాయిలో ఉపయోగించ కోవాలన్నారు. గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ బడులలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఇందిరమ్మ రాజ్యంలో అన్ని శాఖల అధికారులు ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది పాలనలో సాధించిన విజయాలను సక్సెస్ స్టోరీలను తమ వెబ్సైట్లో, సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న దాదాపు 70 లక్షల స్వయం సహాయక మహిళలకు సున్నా వడ్డీ పథకం, బ్యాంకు లింకేజీలు, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తదితర మహిళా సాధికారత పథకాల వివరాలన్నీ వారికి చేరవేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాచార పౌర సంబం ధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లా డుతూ, ప్రభుత్వ విజయాలపై ప్రత్యేకంగా రూపొందిం చిన హోర్డింగులు, షార్ట్ ఫిలిం లు, తదితర ప్రచార అంశాలను హోర్డింగులు, ప్రకటనలు, సోషల్ మీడి యాలా ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిం చాలని తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో ఉన్న దాదాపు 25 వేల ఆర్టీసీ బస్సుల పై ఈ హోర్డింగులు ఏర్పాటు చేయాలను అన్నారు.

---

# భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలి

మొదటిపేజీ తరువాయి అని లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన పరంపర చాలా ఘనమైనవి అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం.. పాటిస్తాం అన్నారు. ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని తెలిపారు. ఇన్ని భిన్న సంస్కృతులు ఒకేచోట ఉండటం నిజంగా చాలా గొప్ప విషయం అన్నారు. ఇవన్నీ కలిసిన సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనదన్నారు. వనవాసి, నగరవాసి అని లోకమంథన్ కార్యక్రమంలో.. అహల్యాబాయ్ హొల్కర్, హొల్కర్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరాంగనల పై ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని తెలిసి హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రేరణ ఎప్పటికీ మనకు అవసరం అన్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తుండటం అభినందనీయం అన్నారు. ఇండోనేషియా సహా వివిధ దేశాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా తమ సంస్కృతిని ప్రదర్శిస్తుండటాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. భారతదేశ ఆధ్యాత్మిక భావనలు, కళలు, సంగీతలు, విద్య, వైద్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందాయన్నారు.

---

# తెలంగాణలో అదానీకి ఇంచు భూమీ ఇవ్వలేదు

## ఆయనతో మోడీది ఆర్థిక బంధం- వ్యవహారంపై తక్షణమే జేపీసీ వేయాలి

## కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపాటు

హైదరాబాద్,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : దిగ్గజ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ లంచం వ్యవహారం తెలంగాణ రాజకీయాలను వేడెక్కి స్తోంది. అదానీ అంశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. అలాగే ప్రధాని మోదీపైనా నిప్పులు చెరిగారు. స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుంచి తెలంగాణ సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవ డం తప్పు కాదా అని కేటీఆర్ ప్రశ్నించడంపై మహేశ్ గౌడ్ స్పందించారు. స్కిల్ యూనివ ర్సిటీకి కేటీఆర్ విరాళం ఇచ్చినా తీసుకుంటా మంటూ ఆయన చురకలు అంటించారు. అదానీ కుంభకోణాన్ని అమెరికా అధికారులు బట్టబ యలు చేసినందున వెంటనే అతన్ని అరెస్టు చేయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.అదానీ దాదాపు రూ.2వేల కోట్లమేర లంచాలు పంచారు. ఆయన అవినీతిపై రాహుల్గాంధీ ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ స్పందించలేదు. అర్హత లేకపోయినా అదానీకి రూ.వేల కోట్ల రుణాలు ఇచ్చారు. ప్రధాని మోదీ అండతో అనేక విమానాశ్రయ కాంట్రాక్టులు చేజిక్కిం చుకుని అవినీతి సామ్రాజ్యం స్థాపించారని అన్నారు. శుక్రవారం గాంధీభవన్లో ఏర్పాటు చేసిన మీడియా తెలంగాణలో అదానీకి ఇంచు భూమీ ఇవ్వలేదు సమావేశంలో ఆయన మాట్లాడారు. అదానీపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపేందుకు తక్షణమే జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) ఏర్పాటు చేయాలని కోరారు. 2014 తర్వాత అదానీ సంపద ఎలా పెరిగిందో చూశాం. రూ.100 కోట్ల అవినీతి జరిగిందని చెప్పి సీఎంలను జైల్లో వేశారు. రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడిన అదానీపై చర్యలేవని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. అదానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇంచు భూమి ఇవ్వలేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తెలిపారు. నేరం రుజువైతే అదానీతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకుంటామని ఆయన తేల్చి చెప్పారు. అదానీ అరెస్టయితే ప్రధాని మోదీ రాజీనామా తప్పదని టీపీసీసీ చీఫ్ జోస్యం చెప్పారు. అదానీ ఆర్థిక నేరంలో మోదీకీ భాగస్వామ్యం ఉందంటూ మహేశ్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. అదానీని వెంటనే అరెస్టు చేయాలని, అంశంపై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదానీ అరెస్టయితే అనేక అంశాలు బయటకి వస్తాయని చెప్పుకొచ్చారు. మోదీ ప్రభుత్వంలో ఆయన వేల కోట్ల లబ్ది పొందారని, అదానీ ఆగడాలపై రాహుల్ ఎన్నిసార్లు ప్రశ్నించినా మోదీ కనీసం స్పందించలేదని మహేశ్ గౌడ్ మండిపడ్డారు. అర్హత లేకున్నా అదానీ రుణాలు పొందారని, ఆయన వల్ల ప్రజలపై పెను భారం పడిందని ఆగ్రహించారు. అనేక దేశాలనూ అదానీ మోసం చేశారంటూ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కెన్యా దేశం మాదిరిగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదానీతో చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. అదానీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ.. ఢిల్లీలో ఒకలా తెలంగాణలో మరోలా మాట్లాడుతు న్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. అదానీ అవినీతిపరుడు అయినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నీతిపరుడు ఎలా అవుతాడో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుంచి రేవంత్ రెడ్డి సర్కార్ రూ. 100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అంటూ ప్రశ్నించారు. కోహినూరు హోటల్లో మంత్రి పొంగులేటి, అదానీ రహస్య సమావేశం నిజం కాదా అంటూ ధ్వజమెత్తారు. అదానీతో దేశానికి నష్టమైతే తెలంగా ణకు నష్టం కాదా అంటూ ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే అదానీతో తెలంగాణ సర్కార్ చేసుకున్న ఒప్పందాలు వెంటనే రద్దు చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మహారాష్ట్ర వెళ్లి అదానీని గజదొంగ అని చెప్పిన రేవంత్.. తెలంగాణలో మాత్రం ఆయనకు గజమాల వేశారంటూ ధ్వజమెత్తారు.

---

# చెరువులను పునరుద్ధరించాలంటే ఇళ్లను కూల్చనవసరంలేదు

## కొన్నిసార్లు మనసును చంపుకొని పని చేయాల్సి వస్తోంది

## మీడియా సమావేవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : ఎల్టీఎల్ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించడంతో పాటు, కొత్త నిర్మాణాలు రాకుండా అడ్డుకోవడమే తమ బాధ్యత అని హైడ్రా కమిషనర్ రంగ నాథ్ తెలిపారు. చెరువులను పునరు ధరించాలంటే ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదన్నారు. చెరువులో నీటి విస్తీర్ణం, సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్లు, విలేజ్ మ్యాప్లను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నామన్నారు. ఈ మేరకు హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో రంగనాథ్ మాట్లాడారు. “అమిన్పూర్ చెరువు తూములు మూసివేయడం వల్లే లేఅవుట్లు మునిగాయి. ఎఫ్టీఎల్ లెవెల్ పరిగణనలోకి తీసుకొని చెరువులు సర్వే చేయిస్తాం. తప్పుడు అనుమతులు ఇచ్చినవి, అనుమతులు రద్దు చేసిన ఇళ్లను మాత్రమే హైడ్రా కూల్చివేసింది. అనుమతులు లేకుండా ఉన్న ఇళ్లు.. పెద్దవాళ్లవైనా, పేదలవైనా కూల్చక తప్పదు. కొంతమందిపై చర్యలు తీసుకోవడం వల్లే హైడ్రా చేసే పని అందరికీ తెలిసింది. ప్రజల్లో ఎఫ్టీఎల్, బఫర్ జోన్లపై అవగాహన వచ్చింది.. దీనిపై చర్చ కూడా జరుగుతోంది. అక్రమ నిర్మాణాల విషయంలో.. మానవత్వంతో ఆలోచిస్తే సమాజమంతా బాధపడాల్సి వస్తుంది. కొన్నిసార్లు మనుసును చంపుకొని పని చేయాల్సి వస్తోంది. ఎన్టీఎల్ పరిధి నిర్ధారించాక ఏదైనా నిర్మాణం చేపడితే అలర్ట్ వస్తుంది. అక్రమ నిర్మాణాల నియంత్రణకు అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తున్నాం. ఇప్పటివరకు ఎన్నో ఆక్రమణలు జరిగాయి.. ఇకపై అలా జరగకుండా అడ్డుకోవడమే ప్రభుత్వ ఉద్దేశం. హైడ్రా పనితీరు కారణంగా ప్రజల్లో అవగాహన పెరిగింది. చెరువులు ఆక్రమణకు గురికాకుండా స్థానికులు కూడా నిఘా పెడుతున్నారు” అని రంగనాథ్ తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



హత్నూర,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వడ్డేపల్లి గ్రామానికి చెందిన సిహెచ్ జ్యోతి తండ్రి నర్సింలు కు తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దండు ప్రవీణ్ రావు చేతుల మీదుగా రూ.18000ల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ సురేష్ గౌడ్, చంద్రశేఖర్ రావు, లక్ష్మణ్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి శంకర్







పుల్కల్ ,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : మండల పరిధిలోని మిన్పూర్ గిరిజన తండాలో ఉన్న ప్రాథమిక పాఠశాలను శుక్రవారం నాడు మండల విద్యాధికారి శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అట్టి పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం నాణ్యత గురించి విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత గురించి ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు విద్యాభ్యాసం అందించడంలో ఏ ఒక్క ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహించవద్దన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు వారికి క్రీడల్లో సైతం ముందు ఉంచాలని ఆయన అన్నారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజనం నాణ్యతతో కూడిన భోజనం అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు కార్పొరేటర్ భూమి పూజ



రామచంద్రాపురం,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : రామచంద్రాపురం డివిజన్ లో జరిగే అభివృద్ధి పనులకు శుక్రవారం కార్పొరేటర్ పుష్ప నాగేష్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ లోని శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ బస్సు రూట్ లో సుమారు 17 లక్షలతో నూతన ఆక్టోగోనల్ పోల్స్ పనులకు నేడు భూమిపూజ చేసి ప్రారంభించామని తెలిపారు .అలాగే సుమారు ఒక కోటి రూపాయలతో బస్సు రూట్ లో సుందరీకరణలో భాగంగా సీసీ రోడ్ కు నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే 10 మీటర్ల విస్తరణతో రోడ్ పనులు జరగనున్నాయని అన్నారు. రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ఫార్మర్లు పక్కకు తొలగించాలని పర్యటనలో ఎలక్ట్రిసిటీ అధికారులకు కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రభు, నాయకులు మావీన్ గౌడ్, పీటర్, ఐలాపూర్ ఐలేష్, ఎల్వర్తి మల్లేష్, మహమ్మద్ హబీబ్, కావలి నగేష్, కావలి శ్రీరాములు, సీఎం మల్లేష్, బైకన్ నవీన్ యాదవ్, బాలయ్య, మోహన్, మహేష్, ఖాజా, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ పురోహితుడికి గౌరవ డాక్టరేట్ పట్టా




సదాశివపేట,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట పట్టణమునకు చెందిన ప్రముఖ పురోహితులు శ్రీ లలితాంబిక జ్యోతిషాలయం, జ్యోతిష్య వాస్తు నిలయం స్థాపకులు దైవజ్ఞ, వాస్తు ప్రవీణ, కె శ్రీనివాసమూర్తి పంతులుకు ఢిల్లీలోని వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమిషన్ సంస్థ గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. నవంబర్ 20వ తేదీ బుధవారం ఢిల్లీలోని ప్రధానమంత్రి సంగ్రహాలయములోని నెహ్రూ ఆడిటోరియంలో గౌరవ డాక్టరేట్ అందజేశారు. గత 20 సంవత్సరాలుగా జ్యోతిష్య వాస్తు శాస్త్రాలపై చేస్తున్న పరిశోధనకు గాను మరియు విశేష సేవా కార్యక్రమములు చేస్తున్నందుకు గాను ఈ గౌరవ డాక్టరేటును అందజేశారు. ఈ గౌరవ డాక్టరేటును ప్రముఖ బాలీవుడ్ నటుడు విందు ధారాసింగ్, మాజీ టిబిటన్ పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ ఆచార్య ఏషీ పుష్టాక్, సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్ మాజీ సెక్రటరీ జనరల్ రోహిత్ పాండే, బుద్ధిష్ట్ మెంబర్ ఆఫ్ మైనార్టీ కమిషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రించ్చిన్ మాల, ఎన్ఎండిసి సభ్యురాలు విశాఖ సైలని వీరి చేతులు మీదుగా గౌరవ డాక్టరేటును శ్రీనివాసమూర్తి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సదాశివపేటకు చెందిన పలువురు రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు శ్రీనివాసు మూర్తి పంతులు అభినందనలు తెలిపినారు. గతంలో వివిధ సాంస్కృతిక సంస్థల ద్వారా జ్యోతిష్య వాస్తు శాస్త్ర రంగములలో వివిధ అవార్డులు అందుకోవటం జరిగినది. గత 20 సంవత్సరములుగా దైవజ్ఞ శ్రీ నివాస మూర్తి జ్యోతిష్య వాస్తు శాస్త్రాల ద్వారా పురోహితునిగా మరియు ఆధ్యాత్మికవేత్తగా ప్రవచనాలు ఇస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు.

# 75 ఏళ్ళ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**- మెదక్ అడిషనల్ కలెక్టర్ నగేష్ కు డిబిఎఫ్ వినతి**



మెదక్,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : 75 ఏళ్ళ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని దళిత బహుజన ఫ్రంట్ విన్నవించినది. శుక్రవారం నాడు మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ కు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ నేతలు శంకర్, దయాసాగర్ లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చి 75 ఏళ్ళు అవుతున్నందున ఒక ఉత్సవం లాగ జరపాలన్నారు. కోట్లాది మంది అణగారిన వర్గాలను బానిసత్వం, దోపిడి, పిడన, అవిద్య నుండి రాజ్యాంగం విముక్తి కల్పించిదన్నారు. భారత రాజ్యాంగం పై అవగహన పెంపొందించుకొవాలన్నారు. 75 ఏళ్ళ సందర్భంగా లోకసభ, రాజ్య సభ ఉభయ సభల సంయుక్త సమావేశాలు జరుగుతున్నందున రాష్ట్ర అసెంబ్లీ, శాసన మండలి సభల సంయుక్త సమావేశం నిర్వహించి రాజ్యాంగ స్ఫూర్తి పై చర్చించాలన్నారు. రాజ్యాంగ పీఠిక ను ప్రతిజ్ఞ చేయాలన్నారు.

# కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం



నర్సాపూర్,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : కేంద్రంలో మూడవసారి అధికారానికి వచ్చిన బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం అన్నారు. నర్సాపూర్ లో ఏర్పాటు చేసిన సీఐటీయూ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ సంపద పూర్తిగా తాకట్టు పెడుతున్నారని మండిపడారు. జాతీయ సహజ వనరుల, ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ, విధేశీ కార్పొరేట్లకు తెగణామ్ముకొంటుందన్నారు. డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డివిరుస్తుందని అన్నారు. పార్లమెంట్లో మూడు రైతంగ వ్యతిరేక చట్టాలను నిరంకుషంగా అమోదించినప్పటికి రైతంగ, కార్మిక, వ్యవసాయ కార్మికుల సమరశీల సుధీర్ఘ ఉద్యమాలతో ఆ చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపశమహరించుకున్నదని గుర్తుచేసారు. అయినా 2016లో నరేంద్రమోడీ పార్లమెంట్ లో ఇచ్చిన కనీస మద్దతు ధర హామీ నేటికీ అమలు కాలేదాన్నారు. కార్మికులు అనేక ఉద్యమాలు చేసి సాధించి తెచ్చుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయాలనీ ప్రభుత్వం కుట్ర పనుతుందన్నారు. దేశ వ్యాప్తంగా కార్మికులందరికి కనీస వేతనాలు 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా, కార్మిక, వ్యవసాయ కార్మికుల కోసం నిర్వహించే దేశ వ్యాప్తంగా నిరసనలలో పెద్ద ఎత్తున్న పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, జిల్లా నాయకులు అన్నపూర్ణ, నాయకులు రమేష్, అశోక్, మాధవి, రాజేందర్, వసంత, రుబ్లీ, పుష్ప, నాగరాణి, శూఖుర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో ఓపెన్ జిమ్ ఏర్పాటు



నర్సాపూర్,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ పురపాలక సంఘం చైర్మన్ శ్రీ దుర్గప్ప అశోక్ గౌడ్ నర్సాపూర్ పట్టణంలో పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో ఓపెన్ జిమ్ ఏర్పాటు రెండు మూడు రోజులలో పూర్తి హంగులతో ప్రారంభించడం జరుగుతుందని, ప్రజలు ఆరోగ్యంగా ఉండుటకు గాను ఓపెన్ జిమ్ సద్వినియోగం చేసుకోవాలని, ఇట్టి ఓపెన్ జిమ్ ప్రజల కోసం యువత కోసం ఏర్పాటు చేస్తున్నందున దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా అందరి మీద ఉంటుందని తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే నర్సాపూర్ ప్రభుత్వ కాలేజీలో ఏర్పడిన నీటి ఎద్దడిని తీర్చడానికి పైప్ లైన్ ఏర్పాటుచేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అలాగే కాలేజీ పక్కన హై స్కూల్ బీసీ హాస్టల్ ఎస్సి హాస్టల్ ఉన్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్స్, హెడ్మాస్టర్, టీచర్స్, రపాలిక సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలు



నర్సాపూర్,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ స్థానిక ఎల్లంకి జూనియర్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక తెలంగాణ నర్సాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి ప్రతిభా పోటీ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు నర్సాపూర్ మండల పరిధిలోగల 25 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్షలు 75 మంది విద్యార్థులు మండల స్థాయి పోటీలకు హాజరు కావడం జరిగింది. ఈ జన విజ్ఞాన వేదిక తెలంగాణ చెకుముకి మండల స్థాయి ప్రతిభ పోటీలలో ప్రభుత్వ పాఠశాలల తెలుగు మీడియం క్యాటగిరీలో స్థానంలో నిలిచిన పాఠశాల జెడ్పీహెచ్ స్ చిన్న చింతకుంట, ద్వితీయ స్థానము జడ్పీ బాలికలు ఉన్నత పాఠశాల నర్సాపూర్, తృతీయ స్థానము జెడ్పీహెచ్ స్ బాలుర ఉన్నత పాఠశాల ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం క్యాటగిరీలో ప్రథమ స్థానము నిలిచిన పాఠశాల తెలంగాణ బాలికలు నారాయణపూర్, ద్వితీయ స్థానంలో జెడ్పీహెచ్ స్ కాగజ్ మద్దూర్, తృతీయ స్థానంలో జెడ్పీహెచ్ స్ బంజారా నగర్ ప్రయివేట్ వేటు పాఠశాల ఇంగ్లీష్ మీడియం క్యాటగిరి లో ప్రథమ స్థానంలో విష్ణు హై స్కూల్, నర్సాపూర్, ద్వితీయ స్థానంలో గీత హై స్కూల్ నర్సాపూర్, తృతీయ స్థానంలో సెయింట్ డాన్ బాస్కో హై స్కూల్ పాఠశాలలు నిలిచాయి. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన జెడ్ పి హెచ్ ఎస్ చిన్న చింతకుంట, నారాయణపూర్, విష్ణు హై స్కూల్ పాఠశాలలు 28వ తేదీన జరిగే జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ ప్రతిభ పోటీలలో నర్సాపూర్ మండలం నుండి ప్రాతినిధ్యం వహించుటకు అర్హత సాధించాయి. గ్రామీణ స్థాయిలో గల విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, సమాజంలో గల మూఢనమ్మకాలను పారద్రో లడానికి, సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందించడానికి, జన వేదిక తెలంగాణ చేస్తున్నటువంటి కార్యక్రమాలు హర్షనీయమైన అని కొనియాడారు. చెకుముకి సైన్స్ ప్రతిభ పోటీలు విద్యార్థుల్లోని శాస్త్రీయ దృక్పథాన్ని, పోటీ తత్వాన్ని పొందించడానికి ఉపకరిస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి చిన్నప్పటినుండి ఆర్థిక ఆలోచనను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, మనకి తెలిసిన పదిమందికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శ్రీ తార సింగ్, జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి, స్థానిక ఎల్లంకి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్శ్రీ అశోక్, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎండి షఫీయుద్దీన్, జనవిజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షులు ఎం పండరి, ప్రధాన కార్యదర్శి ఎస్ రమేష్ రాజు, జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలు ఆర్ కిరణ్ కుమార్, శ్రీనివాసరావు, నాగరాజు, గణేష్, సత్యనారాయణ, వెంకటరమణ, పెంటయ్య, మండలంలో గల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎన్నికల డ్యూటీ లో ఉన్న టీచర్లకు ఈఎల్స్ మంజూరి చేయాలి

**- డిఈఓ కు టిపిటిఎఫ్ వినతి**



మెదక్,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : ఎన్నికల విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకి ఈఎల్స్ ను మంజూరి చేయాలని టిపిటిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.యాదగిరి, వెంకట్ రామ్ రెడ్డి లు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా డిఈఓ డాక్టర్ రాధా కృష్ణ ను కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సామజిక సర్వే డేటా ఎంట్రీ నుండి ఉపాధ్యాయులను మినహాయించాలన్నారు. సబ్జెక్టు కొరత ఉన్న ఉన్నత పాఠశాలలకు అధిక సంఖ్యలో విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలకు ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ జాదవ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నజీరొద్దీన్ నాయకులు నాగ భూషణం, మల్లెషం పాల్గొన్నారు.

## రూ. 1,50000/- వేల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



నర్సాపూర్,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : శివంపేట మండలం శభాష్ పల్లి గ్రామానికి చెందిన షేక్ షాహినోద్దీన్ అనారోగ్యంతో హైదరాబాద్ పంజాగుట్ట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందుకుగాను వారి అపరేషన్ నిమిత్తం రూ. 1,50000/- ఒక లక్ష యాభై వేలు ఎల్ఓసీ పత్రాన్ని హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి వారి కుటుంబ సభ్యులకు తాజా మాజీ సర్పంచ్ సత్యం ముదిరాజ్ ఆధ్వర్యం అందజేశారు.

## కాంగ్రెస్ సంబరాల మీద ఉన్నసోయి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో లేదు

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**



గుమ్మడిదల,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : కాంగ్రెస్ సంబరాల మీద ఉన్నసోయి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చూపించడం లేదని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. గుమ్మడిదల మండల కేంద్రంలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తికావస్తున్న పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా, మహాలక్ష్మి, కల్యాణ లక్ష్మి, తులం బంగారం, ఇందిరమ్మ ఇండ్లు ఇలా చెప్పుకుంటే పోతే ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయారని విమర్శించారు. ఆయనప్పటికీ విజయోత్సవ సంబరాలను నిర్వహించుకోవడం సూచనీయమని విమర్శించారు సంబరాల్లో ఉన్న చిత్తశుద్ధి హామీలను అమలు చేయడంలో లేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ఆ తర్వాత విజయోత్సవ సంబరాలను నిర్వహించుకోవాలని డిమాండ్ చేశారు.

## హైదరాబాద్-ముంబై (65) జాతీయ రహదారుల నిర్లక్ష్యం



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : హైదరాబాద్-ముంబై (65) జాతీయ రహదారుల నిర్లక్ష్య చేస్తున్నారని, కొన్ని రోజులగా రహదారుల విస్తరణ కార్యక్రమం జరుగుతుంది. ఈ జాతీయ రహదారుల విస్తరణ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని జాతీయ రహదారుల అధికారులు కంది చౌరస్తా నుంచి పోతిరెడ్డి పల్లి చౌరస్తా వరకు రహదారి విస్తరణ విధులను సంగారెడ్డి జిల్లాలోని హైదరాబాద్ ఐ.ఐ.టి నుంచి సంగారెడ్డి జిల్లా ప్రధాన కేంద్రమైన పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు హైదరాబాద్-ముంబై జాతీయ రహదారిపై జాతీయ రహదారి ఉన్నతాధికారులు రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా రోడ్లను త్రవ్వి వదిలేస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా జాతీయ రహదారి పై ప్రతినిత్యం ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ కు అంతరాయం జరుగుతుంది. ఈ ట్రాఫిక్ అంతరాయం వలన వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ ట్రాఫిక్ అంతరాయాన్ని నియంత్రించలేక సంగారెడ్డి జిల్లా ట్రాఫిక్ పోలీస్ అధికారులు లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. హైదరాబాద్-ముంబై జాతీయ రహదారి నెంబర్(65) కు సంబంధించిన జాతీయ రహదారి అధికారులు స్పందించగలరని వాహనదారులు మరియు ప్రజలు కోరుచున్నారు.

## సీపీయం రాష్ట్ర మహాసభల సందర్భంగా బొల్లారంలో ఉచిత వైద్య శిబిరం

**- వైద్యం బాధ్యత పాలకులే తీసుకోవాలి**

**- సిపిఎం నేత కే రాజయ్య**




సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : సీపీయం రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా బొల్లారంలో మమత హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య, కార్మిక సంఘాల నాయకులు వరప్రసాద్ రెడ్డి, జై ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు వైద్యాన్ని అందించే బాధ్యత పాలకులు తీసుకోవాలని సీపీయం నేత కే రాజయ్య అన్నారు. అలాగే విస్తృతంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కార్మిక సంఘాల నాయకులు వరప్రసాద్ రెడ్డి అన్నారు. సీపీయం ఉచిత శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని జై ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ కొనియాడారు. వారు మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరికీ వైద్యం అందినప్పుడే దేశం ముందుకు పోతుందని అన్నారు. అనేక మంది ప్రజలు నేటికీ వైద్యం అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వైద్యము అందుబాటులో లేక పేదరికం ఉండడం ఉండడంతో అనేక మంది హాస్పిటల్ కి పోలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య ఖర్చులు భరించలేక, ఉన్న ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యం అందరికీ అందించడం లేదని అన్నారు. ప్రజలందరికీ వైద్యాన్ని అందించే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య శిబిరానికి నిర్వహించడానికి ముందుకు వచ్చిన మమత హాస్పిటల్ వారికి అభివందనాలు తెలియజేశారు. సామాజిక స్పృహ కలిగి ఉండాలని, ప్రతి దానిని వ్యాపార దృక్పతో చూడకూడదని కోరారు. జనవరి 25 నుండి 28వ తేదీ వరకు జరిగే సీపీయం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ మహాసభలలో తెలంగాణ ప్రజల సమస్యను చర్చించిడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అన్నారు. మమత హాస్పిటల్ డాక్టర్ ఆదర్శ్ మాట్లాడుతూ సామాజిక దృక్పధంతో పని చేస్తున్నామని, అనేక చోట్ల కూడా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఆదరిస్తురని తమ వంతుగా సామాజిక సేవ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మమత హాస్పిటల్ డాక్టర్ అజయ్ వారి సిబ్బంది, నాయకులు సురేందర్ రెడ్డి, ముత్యాలు, సుజాత, జర్నలిస్టు యూనియన్ నాయకులు రామకృష్ణ, కార్మిక సంఘాల నాయకులు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, సీపీయం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ సంఘం నూతన భవన ప్రారంభోత్సవం

**- పులిమామిడి రాజును ముఖ్య అతిథిగా ఆహ్వానించిన ముదిరాజ్ సంఘం నాయకులు**



సదాశివపేట,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి మండలం ఇస్మాల్ ఖాన్ పేట గ్రామం నందు నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం కందిగాని పాండీ 1 యొక్క నూతన భవన ప్రవేశము, సత్యనారాయణ స్వామి వ్రతము మరియు ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించుటకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును ఆహ్వానించారు. తేది 25-11-2024 సోమవారం రోజున ఉదయం 10. 00 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించబడును కావున ముదిరాజ్ బంధువులందరూ సూచించిన సమయానికి తప్పక విచ్చేసి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరడం జరిగింది. ఇట్టి కార్య క్రమంలో అధ్యక్షులు వడిగపల్లి నాగరాజు, వడియపల్లి జనార్ధన్, వడియపల్లి ప్రభు, నీరుడి వెంకటేష్, యాదయ్య, సత్యనారాయణ, వడ్ల పుష్పమ్మ, శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- జడ్పీ సీఈవో స్వప్న**

హత్నూర,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జడ్పీ సీఈవో హత్నూర మండల ప్రత్యేక అధికారి స్వప్న పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీవో శంకర్ తో కలిసి సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని లక్మా తాండ గ్రామాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ స్వప్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామంలో ఉన్నటువంటి పురవీధులు శుభ్రపరచడంతో పాటు డ్రైనేజీలను ఎప్పటికప్పుడు చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే దినంగా పాటించాలన్నారు. డ్రైడే పాటించడం వల్ల వారంలో ఒకరోజు ఇంటి లోపల బయట ఎటువంటి పదార్థాలు నిల్వ చేయకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలుగు ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ప్రతిరోజు సూచి శుభ్రత



పాటించాలన్నారు. లక్మా తండా అంగన్వాడి కేంద్రం పాఠశాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# కేబియన్ స్పోర్ట్స్ జోన్ ప్రారంభోత్సవం

**- మండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్, బీఆర్ఎస్ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్**






సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : పటాన్ చెరు పట్టణంలోని కేబియన్ స్పోర్ట్స్ జోన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండిఆర్ ఫౌండేషన్ కో - ఫౌండర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులు జుబేర్ అలీ, ముజక్కిర్ అలీ మరియు వారి మిత్రబృందంకి అభినందించారు. ఇలాంటి సౌకర్యాలు స్థానికంగా అందుబాటులోకి రావడం వల్ల స్థానిక యువత క్రీడల మీద దృష్టి సారిస్తారని అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీఐ వినాయక్ రెడ్డి, గూడెం మధు, లియకత్ అలీ, హనుమంత, ఆదిత్య స్థానిక నాయకులు, కేబియన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రివ్యూ మీటింగ్

**- రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ పై తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన కమిషనర్ ఆర్ వి కర్ణన్**

**- ఆహార కల్తీ కి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశం**

సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : ఫుడ్ సేఫ్టీ పై శుక్రవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అనంతరం ఫుడ్ సేఫ్టీ పై తనిఖీలు నిర్వహించాలని, అన్ని ప్రభుత్వ, ప్రవేట్ హాస్టల్స్ లపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ ల్యాబ్ లను బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. కుక్ లకు, ఫుడ్ లాండ్రీస్ కు ఫుడ్ సేఫ్టీ అధికారులు అవసరమైన అవగహన, శిక్షణ తరగతులు నిర్వహించాలి.రాష్ట్రం లో ఫుడ్ సేఫ్టీ పై ఇతర రాష్ట్రాల కు ఆదర్శంగా, హైదరాబాద్ కు ఉన్న ఫుడ్ బ్రాండ్ నిలిచేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ పై తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్



ద్వారా కమిషనర్ ఆర్ వి కర్ణన్ వివరించారు. ఈ సమీక్షలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చోంగ్తూ, టి జి యం యస్ ఐ డి సి ఎండి హేమంత్, డియం ఈ డా. వాణీ, రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్, ఐపీయం డైరెక్టర్ డాక్టర్ శివలీల తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి శ్రేణులు సన్నద్ధంగా ఉండాలి

**- నారాయణఖేడ్ నియోజకవర్గ క్రియాశీల సభ్యత్వ నమోదు ఇన్చార్జి రవిశంకర్..**



పెద్ద శంకరంపేట,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం బూత్ సాయి వరకు బిజెపి నాయకులు కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలని నారాయణఖేడ్ నియోజకవర్గ బిజెపి సభ్యత్వ నమోదు ఇన్చార్జ్ రవిశంకర్ అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ తో పాటు పలువురికి క్రియాశీల సభ్యత్వ పత్రాలను ఆయన అందజేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.. బూత్ స్థాయి వరకు కార్యకర్తలు బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించడంతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రజనీకాంత్... పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్.. ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్.. నాయకులు కృష్ణ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ ల అమలు పై అద్భుత కళా ప్రదర్శన



సంగారెడ్డి,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో ప్రజా పాలన ప్రారంభమై ఏడాది కావస్తుండడంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ల ఆదేశాల మేరకు, సమాచార పౌర సంబంధాల శాఖ-జిల్లా పౌర సంబంధాల అధికారి పర్యవేక్షణలో జరుగుతున్న తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల కళాయాత్ర లో భాగంగా ' ప్రజా విజయోత్సవాలు" జిల్లాలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. శుక్రవారం కంది మండలంలోని చెర్యాల, చిమ్నాపూర్ గ్రామాలతో పాటు కంది మండల కేంద్రంలో కళా యాత్ర విజయోత్సవ ప్రదర్శన పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ 'ఆట - పాట - మాట'ల ద్వారా ప్రజలకు వివరించారు. కళాకారుల పాటలు ప్రజల్ని ఎంతో ఆకట్టుకున్నాయి. సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారంటీల అమలు యొక్క అభివృద్ధి పథాన్ని వివరించడం జరిగింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రైతులకు రుణమాఫీ, యువ వికాసం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం పది లక్షలకు పెంపు వంటి తదితర పథకాలకు సంబంధించి పాటలు ఆలపించారు. కళాయాత్రలో డి.ఎల్.పి.ఒ,వి.అనిత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం అనతికాలంలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. ఇంకా మిగిలిన పథకాల అమలు ఖచ్చితంగా చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక కళాకారుల పట్ల గౌరవంతో ఈ బాధ్యతను అప్పజెప్పిందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల పై కళాకారుల ప్రదర్శన అద్భుతమని కొనియాడారు.ఈ కళాయాత్రలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆయిదాల సునీల్, డి.రమేష్, ఎన్. దుర్గేష్, ఎస్.మల్లేష్, పి.సంధ్య, ఈ.వినేష్, బి.నవీన్, జి.శంకర్ పాల్గొని కళా ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి మాజీ ఎంపిపి చేర్యాల ఆంజనేయులు, ప్రజాప్రతినిధులు ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# సి.ఐ'ని సన్మానించిన కౌన్సిలర్ చంద్రారెడ్డి



బొల్లారం,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : నూతన సి.ఐ'గా బాధ్యతలు చేపట్టిన రవీందర్ రెడ్డి ని మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సి.ఐ'ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పారిశ్రామిక వార్డులో శాంతిభద్రతల స్థాపనకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అనంతరం బదిలీపై ఐజిపి కార్యాలయానికి వెళ్లిన సి.ఐ గంగాధర్ ను మున్సిపాలిటీ పరిధిలో శాంతి భద్రతల స్థాపనకు చేసిన కృషిని అభినందించారు. బాధ్యతగా విధులు నిర్వహించడమే కాకుండా మానవీయ కోణంలో స్పందించి అండగా నిలబడ్డారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు, బాధితుల పక్షాన నిలబడిన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ, ఐఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మా రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు రమణయ్య, పరుశురాం చక్రపాణి పాండు శేఖర్ యువజన నాయకులు ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి ముద్దు.. తండ్రి వద్దు

- తండ్రిని ఇంటి నుంచి గెంటేసిన కొడుకు
- ఇంట్లో అడ్డం గోడ నిర్మించొద్దనందుకు చితకబాదిన కోడలు, కొడుకు
- ఇంటి వాకిలి తొక్కితే మలమూత్రాలు తాగిస్తామని హెచ్చరిక
- కొడుకు, కోడలుకు పూర్తి మద్దతు పలికిన వియ్యంకుడు
- తండ్రి గదిలోని బీరువా పగలగొట్టి డబ్బు, బంగారం, ఇతర వస్తువుల దొంగతనం
- ఇల్లు, భూమి తమ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : భార్యా పిల్లలను పువ్వుల్లో పెట్టి పోషించాడు. చదువు చెప్పించాడు. కష్టపడి ఇల్లు నిర్మించాడు. ప్రభుత్వం ఇచ్చిన భూమిని సాగు చేసుకుంటూ.. ప్రయివేటులో పని చేస్తూ ఇద్దరు పిల్లలను అల్లారుముద్దుగా పెంచాడు. అనారోగ్యంతో భార్య మృతి చెందిన అనంతరం కొడుకు, కూతురు పెళ్లిళ్లను ఘనంగా చేశాడు. కొడుకు, కోడలు, వీరి ఇద్దరు పిల్లలను 11 సంవత్సరాల పాటు పోషించాడు. కొడుకు, కోడలు చేసిన అప్పు రూ.8 లక్షలను కష్టపడి సంపాదించిన డబ్బుతో చెల్లించాడు. అప్పు చెల్లించిన మరుక్షణం నుంచే ఆ తండ్రికి తిండి పెట్టడం మానేశారు. ఆ తండ్రిపై దాడి చేసి ఇంట్లో నుంచి గంటేశారు. ఇంటి వాకిలి తొక్కితే మలమూత్రాలు తాపుతామని హెచ్చరిస్తున్నారు. ఇల్లు, భూమి తమ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయకపోతే శత్రువులతో కలిసి చంపేస్తామని కొడుకు, కోడలు హెచ్చరిస్తున్న ఉదంతం మెదక్ జిల్లా కొండాపూర్ మండలం మారేపల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

మెదక్ జిల్లా కొండాపూర్ మండలం మారేపల్లి గ్రామానికి చెందిన హన్మకొండ జంగయ్య అత్యంత పేద కుటుంబంలో జన్మించాడు. తల్లిదండ్రులకు ఒకే సంతానమైన జంగయ్యను డిగ్రీ వరకు చదివించారు. ఎన్‌సీసీలో సీ సర్టిఫికెట్ సాధించిన జంగయ్య భారత సైన్యంలో కొన్నాళ్లు పని చేశారు. అంగవైకల్యం ఏర్పడటంతో సైన్యం అతన్ని పింఛన్ మంజూరు చేసి ఇంటికి పంపించింది. పది సంవత్సరాలపాటు గ్రామంలో ప్రయివేటు ప్రాథమిక పాఠశాల నడిపించాడు. సబ్ ఎడిటర్‌గా శిక్షణ పొందిన అనంతరం వివిధ దినపత్రికల్లో పని చేస్తున్నాడు. మారేపల్లిలో ప్రభుత్వం సర్వే నంబరు 78/5లో ఇచ్చిన 1.30 ఎకరాల అసైన్‌మెంట్ భూమిని సాగు చేసుకుంటూ భార్య, కొడుకు, కూతురును పోషించుకుంటున్నాడు. కష్టపడి 156 చదరపు గజాలలో ఇల్లు (ఇంటి నంబరు 4-4-2-%బా%1) నిర్మించుకున్నాడు. భార్య హేమలత కిడ్నీలు పాడవడంతో సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రి, హైదరాబాద్‌లోని సాయివాణి ఆసుపత్రి, ఉస్మానియా ఆసుపత్రి, ఎంఎన్‌ఆర్ ఆసుపత్రిలో భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేసి వైద్యం చేయించినా ఫలితం లేకుండా పోయింది. 2010లో ఎంఎన్‌ఆర్ ఆసుపత్రికి తీసుకెళ్తే అక్కడ చికిత్స పొందుతూ అతని భార్య హేమలత మృతి చెందింది. అనంతరం తాను కష్టపడి సంపాదించిన డబ్బుతో కొడుకు జయవర్ధన్, కూతురు ప్రియాంక్ పెళ్లిళ్లు చేశాడు. మల్కాపూర్ చౌరస్తా దగ్గర పెప్సీ కంపెనీ పక్కన 2003లో 108 గజాల ఇంటి స్థలం కొనుగోలు చేసి కూతురు ప్రియాంక పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించాడు. కూతురు పెళ్లికి చేసిన రూ.6 లక్షల అప్పులను తానే కష్టపడి సంపాదించి చెల్లించాడు. జయవర్ధన్ పెళ్లి ఖర్చులు రూ.2 లక్షలు జంగయ్యనే చెల్లించాడు. ఏదో పని చేసి భార్యా పిల్లలను పోషించుకోవాలని కొడుకు, కోడలుకు ఎన్నిసార్లు చెప్పినా వినలేదు. జంగయ్య బతికినంత కాలం కొడుకు, కోడలు, వీరి పిల్లలను పోషించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని బయటి ఎవరికి చెప్పినా చంపేస్తామని హెచ్చరిస్తున్నారు.

2011%-%2012వ సంవత్సరంలో జయవర్ధన్ తన భార్యకు సంబంధించిన మూడు తులాల బంగారం పుస్తెల తాడు, తన భార్య హేమలతకు చేయించిన బంగారం కమ్మలు, బంగారం రెండు గొలుసులను ముత్తూట్ ఫైనాన్స్ ( సంగారెడ్డిలోని పాత బస్టాండ్ దగ్గర ఉన్నది) లో తాకట్టు పెట్టి రూ.50 వేల అప్పు తెచ్చుకున్నాడు జయవర్ధన్. ఈ అప్పు కట్టకపోవడంతో వడ్డీతో కలిపి రూ.ఒక లక్ష వరకు చేరాయి. మొత్తం అప్పు చెల్లించాలని ముత్తూట్ ఫైనాన్స్ నోటీసు జారీ చేసింది. అప్పు చెల్లించకుంటే కేసు చేస్తామని ఫైనాన్స్‌వాళ్లు హెచ్చరించారు. దీంతో సంగారెడ్డిలో తనకు తెలిసిన అవుసలి పని చేసే వ్యక్తి సహాయంతో అదనంగా మరో రూ.4 వేలు భరించి జంగయ్య ఈ సమస్యను పరిష్కరించాడు. భార్య హేమలత మరణించిన అనంతరం జయవర్దన్ భార్య పద్మ పేరును శ్రీకృష్ణ ద్వాక్రా గ్రూపులో నమోదు చేయించాడు. సాక్షి దినపత్రికలో సబ్ ఎడిటర్‌గా పని చేస్తున్న రోజులలో కొన్నాళ్లు నేను హైదరాబాద్‌లో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతి నెలా శ్రీకృష్ణ గ్రూపు మహిళలు మా ఇంటి దగ్గరకు వచ్చి డబ్బులు చెల్లించేవారు. దీన్ని ఆసరాగా చేసుకున్న జయవర్దన్, పద్మలు శ్రీకృష్ణ గ్రూపు సభ్యులు ప్రతినెలా చెల్లించిన రూ.20 వేల చొప్పున రూ.1.50 లక్షలను సొంతానికి వాడుకున్నారు. కొన్నాళ్లకు జంగయ్య ద్వాక్రా గ్రూపు బ్యాంకు పాస్‌బుక్ పరిశీలిస్తే 8 నెలలుగా జమ చేయలేదని తేలింది. వెంటనే జయవర్దన్‌ను పిలిచి ప్రశ్నిస్తే మేమే వాడుకున్నామని బదులిచ్చారు. ఈ విషయం పదిమందికి తెలిస్తే పరువు పోతుందని జంగయ్య వెంటనే హైదరాబాద్‌లో తన స్నేహితుడి దగ్గర వేసిన చిట్టి లేపి బ్యాంకులో డబ్బు జమ చేశాడు. గ్రూపు సభ్యులకు నచ్చజెప్పి గొడవకాకుండా జాగ్రత్త పడ్డాడు.

కొడుకు జయవర్దన్, కోడలు పద్మ అలియాస్ కాశమ్మ కలిసి ఇతరుల వద్ద చేసిన రూ.8 లక్షల అప్పు జంగయ్యనే చెల్లించాడు. వీరు చేసిన అప్పు చెల్లించడానికి జంగయ్య తాను కొనుగోలు చేసిన ఐదు గుంటల ( ప్రస్తుత ధర గుంటకు రూ.3 లక్షల చొప్పున రూ.15 లక్షలు ) భూమి అమ్మేశాడు. మారేపల్లికి చెందిన ఎస్ఐ ఆటిపాముల మార్కెండయ్య దగ్గర జయవర్దన్ చిట్టి వేసి డబ్బులు కట్టకపోతే ఇతని బైక్ గుంజుకెళ్లాడు. జయవర్దన్ బైక్‌ను మార్కెండయ్య దగ్గర నుంచి తీసుకురావడానికి జంగయ్య తన బైక్ అమ్మేశాడు. 8 సంవత్సరాల క్రితం జయవర్ధన్ ఆరోగ్యం పాడ్కె చనిపోయే స్థితిలో ఉన్నప్పుడు తండ్రి రూ.2 లక్షలు ఖర్చు చేసి వైద్యం చేయించి బాగు చేయించి అతని ప్రాణాలు కాపాడాడు. జయవర్దన్ కొడుకుకు వైద్యం ఖర్చులు రూ.50 వేల పైచిలుకు తానే చెల్లించాడు. 2010లో కూతురు ప్రియాంకకు అపెండిక్స్ సమస్య వస్తే.. దాదాపు రూ.ఒక లక్ష ఖర్చు చేసి వైద్యం చేయించి ఆమె ప్రాణాలను కాపాడాడు. 2020వ సంవత్సరం వరకు తన కొడుకు, కోడలుతో పాటు వీరి ఇద్దరి పిల్లలను జంగయ్యనే పోషించాడు. కొడుకు, కోడలు చేసిన మొత్తం అప్పు చెల్లించిన మరుసటి రోజు నుంచి జంగయ్యకు తిండి పెట్టడం బంద్ చేశారు. జంగయ్య తినే తిండిలో ఉచ్చ కలిపి పెట్టాలని జయవర్దన్ తన భార్య పద్మను ఆదేశించేవాడు. అలా చేస్తేనే జంగయ్య కావురం ఒంగుతుందని జయవర్దన్, పద్మ రోజూ బూతు మాటలతో అవమానించారు. రోజూ జంగయ్యను మానసికంగా వేధించారు. వీరి వేధింపులు, అవమానాలను భరించలేక జంగయ్య మరో పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు జన్మించాడు. దీంతో మరింత కక్ష పెంచుకున్న కొడుకు, కోడలు మూడు సంవత్సరాల క్రితం జంగయ్య గదిలోకి వెళ్లకుండా అడ్డం గోడ నిర్మించారు. అతనిపై దాడి చేసి కర్రలు, ఇటుక పెళ్లలతో కొట్టి చంపాలని ప్రయత్నిస్తే గ్రామస్తులు రక్షించారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే పిల్లలతో సహా తాము ఒంటి మీద పెట్రోల్ పోసుకుని నిప్పంటించుని ఆత్మహత్య చేసుకుంటామని జయవర్దన్, ఇతని భార్య పద్మలు బ్లాక్‌మెయిల్ చేశారు. నాటి నుంచి జంగయ్యను ఇంట్లోకి రానివ్వడం లేదు. సంగారెడ్డిలో ప్రతినెలా ఇంటి అద్దె రూ.5 వేలు చెల్లించడానికి జంగయ్య నానా అవస్థలు పడుతున్నాడు.

ఎఫ్ఐఆర్ నంబరు 160/2020 తేదీ:12-09-2020లో నిందితుల్కెన కొందరు కుర్మ కులస్తులతో కుమ్మక్కై జంగయ్య ఊరిలోకి వెళ్తే చంపాలని జయవర్దన్, పద్మలు కుట్ర చేస్తున్నారు. తేదీ:30%-12-%2021 నాడు రాత్రి దాదాపు 7.30 గంటల ప్రాంతంలో గదిలో ఉన్న బీరువాను పగులగొట్టి అందులో జంగయ్య దాచుకున్న రూ.ఒక లక్ష, ఐదు తులాల బంగారం (ఒకటి రెండు తులాల గొలుసు, మరొకటి మూడు తులాల గొలుసు), అప్పుల వారికి జంగయ్య చెల్లించిన అప్పు (జయవర్దన్, ఇతని భార్య పద్మ చేసిన అప్పు పత్రాలు) పత్రాలను, భార్య హేమలతకు ఆయా ఆసుపత్రులలో వైద్యం చేయించిన పత్రాలను, శ్రీబీరప్ప కుర్మ సంఘం పేరు మీద కొనుగోలు చేసిన రెండు గుంటల భూమి ( రూ.100 నంబరు: ఆర్ 266500 స్టాంప్ పేపర్ తేదీ:31%-10-%2012 ) ఒరిజినల్ పత్రం, సంఘం రిజిస్టర్లు, మెమరీ కార్డులు ( ఇందులో తన వ్యక్తిగతమైన వీడియోలు, రహస్య సమాచారం ఉంది), జర్నలిజానికి సంబంధించిన పుస్తకాలను, ఇతర పుస్తకాలను, బంగారం, ఫ్రిజ్, టీవీ, డిష్, మూడు సెల్ ఫోన్లు, రెండు బీరువాలు కొనుగోలు చేసిన రసీదులను, ముత్తూట్ ఫైనాన్స్ జయవర్దన్‌కు పంపిన నోటీసు, చరిత్రకు సంబంధించిన వివిధ దినపత్రికలను జయవర్దన్, ఇతని భార్య పద్మ కలిసి దొంగిలించారు. జయవర్దన్ బీరువాను పగులగొట్టి ఫొటోలు తీసి జంగయ్య వాట్సప్‌కు పంపి ఏం పీక్కుంటావో పీక్కోరా అంటూ భూతు మాటాలు తిడుతున్నాడు. తన వస్తువులు తనకు ఇవ్వాలని తేదీ:30%-12-%2021 నాటి నుంచి గ్రామ పెద్దలు, అతని స్నేహితులతో చెప్పించినా జయవర్దన్ ఇవ్వడం లేదు. ఎవరు చెప్పినా వినేది లేదని, ఎవరూ ఏమి పీకలేరని జయవర్దన్ దబాయిస్తున్నాడు. సీక్రెట్ మెమరీ కార్డులను జంగయ్య శత్రువులకు అందజేస్తానని, యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తామని, భార్య పద్మ చేత పోలీసులకు ఫిర్యాదు చేయించి తప్పుడు కేసులు పెడతామని జయవర్దన్ బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడు. హేమలతను బాధలు పెట్టావంటూ వాట్సప్ స్టేటస్‌లో పోస్టులు పెట్టి జంగయ్యను మానసికంగా వేధిస్తున్నారు.

తేదీ:24%-01-%2005 నాడు 10 గుంటల భూమిని జంగయ్య తన భార్య హెమలత పేరు మీద చేయించాడు. ఆమె మరణించిన అనంతరం ఈ పది గుంటల భూమిని నా కొడుకు హన్మకొండ జయవర్దన్ పేరు మీద పౌతీ చేయించాడు. 2011వ సంవత్సరం నుంచి జంగయ్య పేరు మీద ఉన్న 1.30 ఎకరాల భూమిని కొడుకు, కోడలు సాగు చేసుకుంటూ ఇందులో వచ్చిన ఆదాయంలో నుంచి ఒక్క రూపాయి కూడా అతనికి ఇవ్వడం లేదు. పైగా ఇల్లు, 1.30 ఎకరాల భూమిని తమ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించాలని కొడుకు, కోడలు రోజూ జంగయ్యను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

సంగారెడ్డి మండలం కొత్లాపూర్‌లో జంగయ్య అత్తగారికి సంబంధించిన 96ఈ సర్వే నంబరులో రెండు ఎకరాల పది గుంటల భూమి, 291అ సర్వే నంబరులో రెండు ఎకరాల భూమిపై వాటా కోసం అతని భార్య హేమలత కేసు వేసింది. ఈ కేసు వాధించడానికి లాయర్ ఫీజు, ఇతర పత్రాల సేకరణకు దాదాపు రూ.5 లక్షల వరకు ఖర్చులను జంగయ్యను చెల్లించాడు. భార్య హేమలత మృతి చెందిన తరువాత కొడుకు జయవర్దన్, కూతురు ప్రియాంక పేర్లను ఈ కేసులో వారసులుగా నమోదు చేయించాడు. దాదాపు 20 సంవత్సరాల నుంచి ఈ కేసు సంగారెడ్డి కోర్టులో పెండిరగ్‌లో ఉంది. కొడుకు జయవర్దన్, కూతురు ప్రియాంక కలిసి జంగయ్యకు చెప్పకుండానే అతని బావమరిది పేరు మీద ఉన్న భూమిని ఒక్కొక్కరు 2.05 ఎకరాల చొప్పున, మల్కాపూర్‌లోని పెప్సీ కంపెనీ పక్కన సర్వే నంబర్లు 154అ, 154ఆ, 155అ, 155ఆలోని 55 నంబరు గల ప్లాట్‌లో 130 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.

జయవర్దన్, ఇతని భార్య పద్మకు ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. జయవర్దన్ భార్య పద్మ పేరు మీద సర్వే నంబరు 40(ఈ) లో ఉన్న ఎకరం భూమిని ఏడు సంవత్సరాల క్రితం అనంతసాగర్‌లోని ఓ వ్యక్తికి రూ.4 లక్షలకు అమ్మకానికి పెట్టారు. జంగయ్యకు తెలిసిన వెంటనే ఈ తతంగాన్ని అడ్డుకుని జయవర్దన్, పద్మలు చేసిన అప్పులను జంగయ్యనే చెల్లించాడు. ఇదే భూమిని జంగయ్యకు చెప్పకుండా, వీరి పిల్లల భవిష్యత్తును ఏ మాత్రం ఆలోచించకుండా తేదీ:16%-05-%2024 నాడు సంగారెడ్డి పోతిరెడ్డిపల్లిలోని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన పట్లోళ్ల వెంకట్‌రెడ్డి ( సేల్ డీడీ ట్రాన్‌జాక్షన్ నంబరు:2400263163, కొండాపూర్ తహసీల్దార్ ఆఫీస్ డాకుమెంట్ నంబరు:821/2024) కి ఈ ఎకరం భూమి (సర్వే నం:40ఈ) కి రూ.63 లక్షలకు అమ్ముకున్నారు. ఈ భూమిని కొనుగోలు చేసిన వ్యక్తికి పద్మ తండ్రి మాచేపల్లి లక్ష్మయ్య దగ్గరుండీ సర్వే చేయించి హద్దులు చూపించాడు. కనీసం మాచేపల్లి లక్ష్మయ్య కూడా జంగయ్యకు ఏ మాత్రం సమాచారం ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

జంగయ్యకు కొడుకు జయవర్దన్ ఫోన్ చేసి బూతు మాటలు తిడుతున్నాడు. తనను గ్రామ పెద్దలు కూడా ఏమీ చేయలేరని, జంగయ్యకు చెందిన బీరువాలోని రహస్యాలను తన శత్రువులకు ఇస్తానంటూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడు. తన భూమిలో అడుగు పెడితే జంగయ్యను చంపేస్తామని బెదిరిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని హన్మకొండ జంగయ్య కోరుతున్నాడు.

## బొందలో మన్ను వేయొద్దు

భవిష్యత్తులో నేను మరణించిన తరువాత హన్మకొండ జయవర్దన్, ఇతని భార్య పద్మ అలియాస్ కాశమ్మలను నా శవాన్ని కూడా తాకనివ్వొద్దు. నా బొందలో వారి చేతులతో మన్ను కూడా వేయనీయొద్దు. నా శవం అంత్యక్రియల్లో వీరు పాల్గొనకుండా, నా మూడొద్దులు, దశ దిన ఖర్మలకు వీళ్లు రాకుండా చర్యలు తీసుకోవాలి. నేను మరణించిన తరువాత నా భార్య హన్మకొండ స్వప్న, నా కుమారుడు హన్మకొండ రఘువర్దన్‌లకు రక్షణ కల్పించగలరని ప్రార్థన.

-హన్మకొండ జంగయ్య.



Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com